# తల్లిదండ్రులకు చేయూతనిద్దాం, తల్లిపాల సంస్కృతిని కొన సాగిద్దాం

## నేటికి మరియు ఎన్నటికీ !

**తల్లిపాలు ఇవ్వకపోవడం వలన కలిగే నష్టము వెలకట్టలేనిది.**



## ముఖ్య ఉద్దేశ్యాలు :

1. తల్లిపాల ప్రోత్సాహానికి ఉన్నటువంటి విధానాలు మరియు కార్యక్రమాలలోని లోపాలు (Gaps in Policies and Programmes) మరియు తల్లిపాలు ఇవ్వనికారణముగ కలిగే అనర్థాలపై ప్రజలలో అవగాహన కల్పించడం.

2. విధానాలు మరియు కార్యక్రమాలలోని అంతరాలను పూరించి వాటిని చక్కగా అమలుపరచడానికి సూచనలు చేయడం.

# పరిచయం


Photo credit: Nupur Bidla

పిల్లల ఆరోగ్యం, మనుగడ, పోషణ మరియు అభివృద్ధికి బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించడం, మొదటి **6** నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, **6** నెలల మీదట అనువైన అదనపు ఆహారము ఇప్పిస్తూ తల్లిపాలు **2** సంవత్సరముల వయస్సు వరకు లేదా మరింత కాలము కొనసాగించడం - పిల్లలకు సరియైన (Optimal IYCF Practices) పోషణపద్ధతులుగా, WHO/Unicef సంస్థలు సిఫార్సు చేస్తున్నాయి. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిబిడ్డ చర్మ స్పర్శ (Skin to Skin contact) తో తల్లిపాలు ప్రారంభించడము చాలా విశిష్ఠకరమైనది. ప్రపంచ వ్యాప్త పరిశోధన ఆధారాలతో **2016**వ సంవత్సరము లాన్సెట్ వరుస ప్రచురణలలో (2016 Lancet Series) తల్లిపాల సంస్కృతి పెంపొందించడానికి పెట్టుబడుల ఆవశ్యకత (Investment in Breastfeeding) విపులముగా వివరించబడినది.

ప్రస్తుతం మన భారతదేశములో పిల్లలకు నిర్దేశించిన రీతిలో (WHO, UNICEF సిఫార్సులమేరకు) తల్లిపాలు అందడంలేదు. పుట్టిన మొదటి గంటలో కేవలం **41%** పిల్లలకు మాత్రమే తల్లిపాలు ప్రారంభించడం (Early initiation of Breastfeeding) జరుగుతున్నది, **55%** పిల్లలకు మాత్రమే మొదటి **6** నెలలు తల్లిపాలు (Exclusive Breastfeeding) ఇవ్వడం జరుగుతున్నది. నిర్దేశించిన విధముగ తల్లిపాలు ఇవ్వని కారణముగా కలిగే అనర్థాలపై జరిపిన ఒక కొత్త అధ్యయనములో ప్రతి సంవత్సరము నీళ్ళ వీరేచనాలు మరియు నిమోనియా జబ్బులవలన సంభవించే **1** లక్ష పిల్లల మరణాలను నివారించవచ్చునని, **34.7**మిలియన్ల పిల్లలు నీళ్ళ వీరేచనాలకు గురికాకుండ నివారించవచ్చునని, **2.4** మిలియన్ల పిల్లలు నిమోనియో జబ్బునకు గురికాకుండ చూడవచ్చునని, అలాగే **40,382** మంది పిల్లలు ఊబకాయులు (Obesity) కాకుండ కాపాడవచ్చునని తెలియుచున్నది. నిర్దేశించిన విధముగా తల్లిపాలు ఇవ్వని కారణముగ తల్లులు కూడా చాలా అనారోగ్య సమస్యలకు గురికావలసి వస్తున్నది. ఏటా సుమారు **7,000** మంది తల్లులు రొమ్ము క్యాన్సర్ (Breast Cancer), **1,700** మంది తల్లులు అండాశయపు క్యాన్సర్ (Ovarian Cancer) మరియు **87,000** మంది తల్లులు మధుమేహ వ్యాధికి (Type 2 Diabetes) గురి అవుతున్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి **23** నెలల వయస్సు వరకు పిల్లలకు పాల పౌడర్ వాడకము (Formula Feeding) వలన ప్రతి సంవత్సరము **25,393.77** కోట్ల రూపాయలు కుటుంబ ఆదాయము నుంచి ఖర్చు (Family Costs) అవుతున్నది అనగా ఒక కుటుంబ సాధారణవేతనములో **19.4%.** (19.4% of Nominal Wages for Individual Family), మరియు పాల పౌడరు వాడకము వలన కలిగే అనారోగ్య చికిత్సకు **727.18** కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు తెలియుచున్నది.

తల్లిపాలు సంస్కృతి పెంపొందించడానికి తల్లులకు సరియైన సమాచారము (Accurate information on Breastfeeding)తో పాటు కుటుంబము, ప్రసవ ఆసుపత్రులు, యాజమాన్య సంస్థల సహకారము (Support at Home, Health Facilities and Work Places) చాలా అవసరము, ఈ సంవత్సరము తల్లిపాల వారోత్సవ సందేశము "పిల్లలకు తల్లిపాలు ఇవ్వడానికి తల్లులకు అనువైన వాతావరణము కల్పించడం". ఈ సంవత్సరము భారతదేశపు తల్లిపాల వారోత్సవ కరపత్రికలో **3** ముఖ్యమైన తల్లిపాల ప్రోత్సాహక విధానాలు / కార్యక్రమాలు పాలనా పరంగా, నిధులలేమితో, ప్రసవాసుపత్రులు మరియు విపత్తు సమయాలలో సరిగ్గా అమలు కాకపోవడం చర్చించబడినది.

## నిర్దేశించిన విధముగా తల్లిపాలు ఇవ్వని కారణముగా మన దేశములో ఏటా సంభవించే అనర్థాలు.

## RESULTS OF INADEQUATE BREASTFEEDING : INDIA (ANNUALLY)

నివారించగల పిల్లల మరణాలు

**1,00,000**

**Preventable Child Deaths**

పిల్లల నీళ్ళ విరేచనాల కేసులు

**34,791,524**

**(Cases of Diarrhoea)**

రొమ్ము క్యాన్సర్ తల్లులు

**7,976**

**(Cases of Breast Cancer)**

పిల్లల నిమోనియా కేసులు

**2,470,429**

**(Cases of Pneunmonia)**

అండాశయపు క్యాన్సర్ తల్లులు

**1,748**

**(Cases of Ovarian Cancer)**

పిల్లలలో ఉబకాయులు

**40,382**

**(Cases of Obesity)**

మధుమేహ వ్యాధుల తల్లులు

**87,855**

**(Cases of Type II Diabetes)**

అనారోగ్య చికిత్స ఖర్చు

**727.18 Crores***

**(Health Care Costs)**

కుటుంబ ఆదాయ ఖర్చు

**25393.77Crores***

**(Household Costs of Formula Feeding)**

*Extrapolated from the tool, 'The Cost of Not Breastfeeding Tool' (1 US$ = INR 68.5672 as on 16 July 2019)

# ప్రస్తుతం మన దేశములో తల్లిపాల ప్రోత్సాహక విధానాలు మరియు కార్యక్రమాల అమలు తీరు
## (Status of Policies and Progrmmmes on Breastfeeding in India)

తల్లిపాల సంస్కృతి మరియు పిల్లల పోషణపద్ధతుల (Breastfeeding and Optimal IYCF Practices) ఆచరణతీరును **2005** సంవత్సరము నుండి “ప్రపంచ వ్యాప్త తల్లిపాల సంస్కృతి సరళి WBTI " **10** అంశాల (10 Indicators) తో పలు దేశాలలో సర్వే చేయబడుచున్నది. ఈ సర్వేలోని **10** అంశాలకు, ఒకొక్క అంశము అమలుకు **10** మార్కులు చొప్పున **10** అంశాలకు **100** మార్కులు కేటాయించి, అమలు తీరునుబట్టి ప్రక్కన కనపరచిన గ్రాపులో మాదిరిగా కలర్ కోడింగ్ (ఎఱుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ) యివ్వడం జరుగుతున్నది. ఇప్పటి వరకు **97** దేశాలలో ఈ సర్వే నిర్వహించబడినది. **2018** సంవత్సరములో జరిగిన సర్వేలో మన దేశము **78**వ స్థానములో వుంటూ అంశాల అమలులో **100**కి **45** మార్కులతో చాలా వెనుకబడివున్నది. ముఖ్యముగా క్రింద పేర్కొనబడిన **3** ప్రధాన విధానాలు, కార్యక్రమాల అమలు పాలనా పరముగా, నిధుల లేమితో, ప్రసవ ఆసుపత్రులు మరియు విపత్తు సమయాలలో చాలా లోప భూయిష్టముగా ఉన్నది.

చిత్రము 1: ప్రస్తుతం మన దేశములో తల్లిపాల ప్రోత్సాహక విధానాలు మరియు కార్యక్రమాల అమలు తీరు
(Status of Policies and Programmmes on Breastfeeding in India)







**1.** ఇప్పటి వరకు మన దేశములో తల్లిపాల ప్రోత్సాహనికి కార్యాచరణప్రణాళిక మరియు అమలుకు సరిపడే నిధులతో కూడిన ఒక్క అధికారిక విధానము లేదు. ప్రసవ ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతి పెంపొందించడమే ధ్యేయముగా **2016**సం॥లో ఏర్పాటు అయిన జాతీయ స్టీరింగ్ కమిటి (National Steering Committee on Breastfeeding and IYCF) తీర్మానాలు ఇంత వరకు అమలుకు నోచుకోలేదు.

**2.** కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వారు తల్లిపాల ప్రోత్సాహానికై **2016** సం॥లో రూపొందించిన ‘మా’ (MAA - Mother’s Absolute Affection) కార్యక్రమము ద్వారా– పిల్లలకు విజయవంతముగా తల్లిపాలు అందించడానికి సహకరించే **10** సూచనల శిశుమైత్రీ ఆసుపత్రుల కార్యక్రమము (Baby Friendly Hospital Initiative - BFHI) ఇంతవరకు రూపుదాల్చుకోలేదు. ఇప్పటికీ ప్రసవ ఆసుపత్రులు మరియు సమాజములో తల్లిపాలపై సరియైన సమాచారము మరియు అవసరమైన తల్లిపాల మెలుకవలు చెప్పేవారు లేని కారణముగా తల్లులు పిల్లలకు తల్లిపాలు అందించలేక పోతున్నారు. అనవసరముగా పాల పౌడరు వినియోగించబడుచున్నది.

**3.** విపత్తు సమయాలలో ఇబ్బందులకు గురిఅయ్యే చిన్నపిల్లలకు అందించే ఆహార విషయములో (Infant Feeding during disasters) కార్యచరణతో కూడిన ఒక విధానము లేని కారణముగా చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలకు లోనవడం జరుగుచున్నది.

**మన దేశములో పైన పేర్కొనబడిన 3 విధానాలు 2018 ప్రపంచ వ్యాప్త సర్వేలో ఎఱుపు రంగు కోడ్‌తో అమలులో ఉన్న విషయం గమనించవలెను.**

## 2025 నాటికి మన దేశములో తల్లిపాల సంస్కృతి లక్ష్యం

**2012**వ సంవత్సరము ప్రపంచ ఆరోగ్యసంస్థ, ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో **2025** సంవత్సరమునాటికి పిల్లలకు మొదటి **6**నెలలు పూర్తికాలం కేవలం తల్లిపాలు మాత్రమే అందించే వారి సంఖ్య, అప్పటి ప్రపంచ సగటు **38%** నుండి **50%** కు తీసుకురావలెనని నిర్దేశించినది. ఆ రీతిలో మన దేశము **2025** నాటికి **65.7%** కి చేరుకోవలసి ఉన్నది.

https://www.who.int/nutrition/trackingtool/en/
India will have to reach 65.7% by 2025.




## విధానాలు / కార్యక్రమాలలోని అంతరాలను పూరించి సక్రమ అమలుకు కొన్ని కార్యాచరణ సూచనలు : (Action Ideas for Bridging the Gaps)

నిర్దేశించిన విధముగా తల్లిపాలు ఇవ్వకపోవడం వలన చాలా అనర్థాలకు గురి కావలసి వస్తున్నది. ఉన్న విధానాలు / కార్యక్రమాలు ఒక చక్కటి కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్ళితే వీటిని అధిగమించవచ్చును. మరియు **2018** సం॥ WBTI సర్వేలో ఎఱుపు రంగు కోడ్‌తో లోపబూహిష్టంగ అమలు అవుతున్న **3** ముఖ్యమైన విధానాలు **2021** WBTI సర్వేనాటికి అమలులో కొంత పురోగతి సాధించవచ్చును.

తల్లిపాల సంస్కృతికి ప్రతి బంధకముగా ఉన్న తల్లిపాల ప్రత్యామ్నాయాల పరిశ్రమలవారి వ్యాపార పద్ధతులను క్రమబద్దీకరించడానికి, భారతదేశము తల్లిపాల ప్రత్యామ్నాయాల చట్టం - **1992** సం॥, **2003** సం॥ సవరణలతో (IMS Act 1992 with Ammendment in 2003) తీసుకొనివచ్చినది. ఈ చట్టం ద్వారా పరిశ్రమలవారి పాలపొడరు, శిశు ఆహారము, పాల బాటిళ్ళ విక్రయ పద్ధతులు క్రమబద్దీకరించి, తల్లులకు తల్లిపాలు ఇవ్వడానికి ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడడం ముఖ్యఉద్దేశ్యం. కాని ఇంతవరకు పాలనా పరముగా, నిధుల లేమితో, కార్యచరణ ప్రణాళిక లోపముతో ప్రసవ ఆసుపత్రులు మరియు విపత్తు సమయాలలో ఈ చట్టం అమలు కావడం లేదు.

విధాన రూప కర్తలు (Policy Makers), కార్యక్రమ నిర్వాహకులు (Programme Managers), దేశము మరియు రాష్ట్రస్థాయిలో చేయవలసినవి.

1. తల్లిపాల సంస్కృతి మరియు పిల్లల పోషణా పద్ధతులు పెంపొందిచడానికి ఏర్పాటు అయిన జాతీయ స్టీరింగ్ కమిటిని పునరిద్ధరించడం.
2. అన్ని రాష్ట్రాల భాగ్యస్వామ్యముతో జాతీయ స్థాయిలో అవగాహన సమావేశము నిర్వహించి తద్వారా ఒక కార్యచరణప్రణాళికను రూపొందించడం.
3. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ మరియు ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి వారికి తల్లిపాలు ఇవ్వని కారణముగా కలుగుతున్న ఆర్థిక నష్టాలను వివరించి తల్లిపాల సంస్కృతి పెంపొందిచడానికి నిధులు సమకూర్చుకోవడం.
4. కార్యచరణ అమలుకు దేశ రాజధానిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించడం.
5. అదే విధముగా ఇందుకోసం జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక వైద్యాధికారిని నియమించేలా గెజిట్ నోటిఫికేషన్ తీసుకొనిరావడం



Photo credit: IndiaSpend/Swagata Yadavar

6. అన్ని ప్రసవ ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతి పెంపొందిచడానికి ఉద్దేశించిన 'మా' కార్యక్రమము అమలు అయ్యేలా చూడడం
7. ప్రసువ ఆసుప్రతులలో తల్లిపాల మెలకువలపై ప్రత్యేక శిక్షణపొందిన కౌన్సిలర్లు (Lactation Counselors) నియమించడం.
8. 'మా' కార్యక్రమము ప్రైవేట్ ప్రసవ ఆసుప్రతులలో కూడా అమలు అయ్యేలా చూడడం.
9. తల్లిపాల ప్రాముఖ్యతను పాఠ్యాంశముగా వైద్య కళాశాలలో తీసుకురావడం.
10. విపత్తు సమయాలలో సాధారణముగ కనబడే పిల్లల వాణిజ్య ఆహారాలకు బదులు, పిల్లలకు తల్లిపాలు మరియు అనువైన ఆహారము అందించడానికి తగిన సహాయ సహకార ఏర్పాట్లు చేయడం.

# పౌర సమాజము, తల్లిపాల ప్రోత్సాహకులు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆసుపత్రుల అధికారులు చేయవలసినది

1. ఆయా రాష్ట్రాలలో విపత్తు సమయాలలో పిల్లలకు అందించే ఆహార విధానము ఎలా ఉన్నదో గమనించడం.
2. గడచిన 6-12 నెలల కాలములో విపత్తు సమయాలలో పిల్లలకు ఆహారము అందించిన విధానాన్ని తెలుసుకోవడం
3. ప్రసవ ఆసుపత్రులలో 10 సూచనల శిశుమైత్రీ ఆసుపత్రి పథకము అమలు తీరు గమనించడం
4. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సూచనల మేరకు పాల పౌడరు వినియోగము జరుగుచున్నదా లేదా చూడడం
5. తల్లిపాలు ఇవ్వని కారణముగా కలిగే  అనర్థాలను స్థానిక ప్రసారమాధ్యమాల వారికి మరియు సంబంధిత పిల్లల ఆరోగ్యం / పోషణ అధికారులకు తెలియపరచడం
6. ఇదే విషయాన్ని స్థానిక శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్ళి వారి సహాయ సహకారాలు కోరడం
7. ఈ దిశగా చేబడుతున్న చర్యలను సోషియల్ మీడియా మరియు BPNI వారికి తెలియపరచడం.


Photo credit: Neelima Thakur


Photo credit: Nupur Bidla

# తల్లిదండ్రులు చేయవలసినవి

1. ప్రసవ ఆసుప్రతులలో తల్లిపాల మెలకువలపై ప్రత్యేక శిక్షణపొందిన కౌన్సిలర్లు (Lactation Counselors) ఉన్నారా లేదా గమనించడం.
2. ప్రసవ ఆసుప్రతులలో 10 సూచనల శిశుమైత్రీ ఆసుప్రతి పథకము అమలు అవుతున్నదా లేదా గమనించడం.
3. పైన గమనించిన విషయాలను BPNI వారికి తెలియపరచడం.



Photo credit: IndiaSpend/Swagata Yadavar
https://www.indiaspend.com/breastfed-right-how-shrirampurs-babies-escape-malnutrition/

# శిశు మైత్రీ ఆసుపత్రుల పథకం - పిల్లలకు విజయవంతముగా తల్లిపాలు అందించడానికి 10 సూచనలు (WHO 2018)

## కీలక విధానాల నిర్వహణ

(Critical Management Procedures)



Photo credit: IndiaSpend/Swagata Yadavar

1a. ప్రపంచ ఆరోగ్య సమస్థ సమావేశ తీర్మానాలను అనుసరించి అంతర్జాతీయ తల్లిపాల ప్రత్యామ్నాయాల చట్టం అమలు (International Code of Marketing of Breast-milk Substitutes and relevant World Health Assembly resolutions)

1b. శిశువులకు ఆహారము అందించే పద్ధతులపై ఒక లిఖిత ప్రణాళిక (Written infant feeding policy) ఆసుపత్రి సిబ్బందికి మరియు తల్లిదండ్రులకు అందుబాటులో ఉంచడం.

1c. లిఖిత ప్రణాళిక అమలు తీరు తరచుగా పర్యవేక్షిస్తూ నమోదు చేయడం

2. తల్లులకు సహకరించడానికి ఆసుపత్రి సిబ్బంది తల్లిపాల ప్రాముఖ్యతపై చక్కటి అవగాహన కలిగి మరియు తల్లిపాల మెలకువలపై నైపుణ్యాలు తెలుసుకొని ఉండడం.

## గర్భిణి స్త్రీలు మరియు తల్లులకు సహకరించవలసిన కొన్ని ముఖ్య విషయాలు

(Key Clinical Practices)

3. ఆసుపత్రికి వచ్చే గర్భిణి స్త్రీలు మరియు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించడం.
4. బిడ్డ పుట్టిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తల్లిపాలు అందించేలా సహకరించడము మరియు బిడ్డ పుట్టిన వెంటనే తల్లి దగ్గరకు చేర్చి అవిరామ తల్లి-బిడ్డ చర్మ స్పర్శ (Immediate and Uninteruptted Skin to Skin Contact) వలన కలిగే లాభాలను వివరించడం.
5. తల్లిపాలు ప్రారంభించినప్పటి నుంచి తల్లిపాలు కొనసాగించడానికి సహకరించడం.
6. వైద్యరీత్యా అవసరమైతే తప్ప తల్లిపాలకు బదులు ఏ యితర ఆహారము బిడ్డకు ఇవ్వకుండా చూడడం.
7. 24 గంటలు తల్లిబిడ్డ ఒక్కటిగా ఉండేలా చూడడం. (Rooming In)
8. ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ (Infant Feeding Cues) అవసరమైనప్పుడెల్లా పిల్లలకు తల్లిపాలు అందించడం. (Demand Feeding)
9. పాల బాటిళ్ళు, పాల పీకలు వినియోగమువలన కలిగే నష్టాలను తల్లులకు వివరించడం.
10. తల్లి - పిల్లలు ఆసుపత్రినుంచి ఇంటికి వెళ్ళిన తరువాత తల్లిపాలు అందించే విషయములో ఏవైన సమస్యలు వచ్చినట్లయితే ఏ సమయములో నైన ఆసుపత్రిలో వారికి సహకరించేలా సిద్ధముగా ఉండడం.

bpni putting child nutrition at the forefront of social change — IBFAN defending breastfeeding — WBTi World Breastfeeding Trends Initiative (WBTi)

**Breastfeeding Promotion Network of India (BPNI)**
WBTi Global Secretariat Office
*Address:* BP-33, Pitampura, Delhi 110 034. *Tel:* +91-11-27312705/06, 42683059
bpni@bpni.org    http://www.bpni.org
@bpniindia    @bpni.org
https://www.youtube.com/user/bpniindia

**WBW 2019 Telugu Action Folder**
**Resource: BPNI's WBW 2019 English Action Folder**
***Telugu Translation by***
**Dr. K. Kesavulu**
*Central Co-ordination Committee Member - BPNI*
*Civil Surgeon Paediatrician,*
*Medical Superintendent, Govt. District Hospital,*
*Andhra Pradesh Vaidya Vidhana Parishad, HINDUPUR-515 201. A.P.*
*e-mail: doctorkesavulu@gmail.com*
*Special thanks to my beloved baby friendly mothers*
**Mrs. K. Navitha Sree & Mrs. P. Sukanya Kishan**
for their Support in Translation

### About BPNI

The Breastfeeding Promotion Network of India (BPNI) is a 28 years old registered, independent, non-profit, national organisation that works towards protecting, promoting and supporting breastfeeding and appropriate complementary feeding of infants and young children. BPNI works through policy analysis, advocacy, social mobilization, information sharing, education, research, training and monitoring the company compliance with the IMS Act. BPNI is the Regional Coordinating Office for International Baby Food Action Network (IBFAN), South Asia. BPNI also serves as the global secretariat for World Breastfeeding Trends Initiative (WBT*i*) programme, that analyses policy & programmes and galvanises action at country level.

### BPNI's Ethical Policy

BPNI does not accept funds or any support from the companies manufacturing baby foods, feeding bottles or infant feeding related equipments. BPNI does not associate with organizations having conflicts of Interest. We request every one to follow this ethical stance while celebrating World Breastfeeding Week.

### Acknowledgements

This action folder has been produced by the BPNI with the support of the UNICEF India. BPNI profusely thanks Swagata Yadavar/Indiaspend for allowing to use their pictures.

**Written and edited by:** Dr. J.P. Dadhich and Dr. Arun Gupta

**Reviewed by:** Dr Praveen Kumar, Dr Omesh Khurana, Dr CB Dasgupta and Ms Gayatri Singh

**Designed by:** Amit Dahiya